గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి

సివిల్ మిస్ లేనియస్ అప్పీలు నెంబరు.2/2015

–

తేది.10-02-2015

–

తీర్పు:

ప్రాజ్ఞులైన మిర్యాలగూడ, సీనియర్ సివిల్ జడ్జి, ఓ.ఎస్.నెంబరు. 334/2014లోని ఐ.ఏ.నెం.840/2014లో జారీ చేసిన తేది.31-12-2014 ఔట్ ఒఫ్ ఆర్డర్ నుండి ప్రస్తుత సివిల్ మిస్ లేనియస్ అప్పీలు వచ్చియున్నది.

మిర్యాలగూడ మునిసిపాలిటీ లోని, సర్వే నెంబరు.640/ఎ లో పాక్షికంగా-పూర్తయిన నిర్మాణముతో పాటుగా ఉన్న 200చదరపు గజముల కొలతలు గల దావా షెడ్యూల్ ఆస్థిలో ఆమె శాంతియుత మరియు స్వాధీనంలో ప్రతివాదులు జోక్యం చేసుకోకుండా, నిరోధించుట మరియు ఆస్తి హక్కు ప్రకటన కొరకు, అప్పీలుదారు తన స్వంత తండ్రి మరియు జనరల్ పవర్ ఆఫ్ ఎటార్నీ కల్గియున్న వారి ద్వారా పైన పేర్కొన్న దావాను దాఖలు చేసెను. దావాతో పాటు, తాత్కాలిక నిషేధాన్ని కోరుతూ అప్పీలుదారు ఐ.ఏ.నెం.840/2014 ను దాఖలు చేశారు.

అప్పీలుదారుడు హక్కు కోరుతున్నట్లు, ఏ ప్లాటుకు సంబంధించి దావా వేయబడినదో, అది, *మిర్యాలగూడ గ్రామములోని* సర్వేనెంబరు.626లో ఉన్నదని సర్వే నెంబరు.640/ఎ లో లేదనియు సర్వేనెంబరు.626లోని భూమి ప్రభుత్వ భూమి అని దానికి సంబంధించి ప్రతివాదుల ఎదురు-ప్రమాణ పత్రములో నొక్కి పేర్కొనినారు; ఇంటి స్థలం కొరకు ప్రతివాదుల దరఖాస్తుపై,25-10-2012 తేది గల అధికారక చర్యలు ద్వారా, మిర్యాల గూడ, తహశీల్దార్ ప్రతివాదులు నెం.1 మరియు 2లకు సర్వే నెంబరు.626లో ప్లాటు నెం.6 మరియు 7లను కేటాయించినారు; మరియు ఇంటి గుమ్మం ఎత్తు వరకు ప్రతివాది నిర్మాణం చేసిను మరియు ప్రతివాది నెం.2 పునాది వరకు లెపెను.ప్రతివాదులు *తమకివ్వబడిన* ప్లాట్లలో వారు లేపిన నిర్మాణాలను ఆమె పెంచినట్లు , దురుదేశ్యముతో అప్పీలు దారుడు హక్కు కోరుతున్నదని, అందువలన, ప్రతివాదులు

వాదించుచున్నారు.అప్పీలుదారుని తరపున ఎక్జిబిట్. పి-1 నుండి పి-4లను, ప్రతివాదుల తరపున ఎక్జిబిట్. ఆర్-1 నుండి ఆర్-14 లను దాఖలు చేసెను.

కక్షిదారుల వారికి చెందిన వాదనలకు సంబంధించి, క్రింది కోర్టు ఈ క్రింది ముఖ్యాంశములను రూపొందించినది

“1. మధ్యంతర నిషేధాన్ని మంజూరు చేయడానికి పిటిషనర్ ఒక ప్రాధమిక *కేసును తయారు* చేశాడా?

2. సమతూల్యత యొక్క అనుకూలత పిటిషనరు పక్షమున ఉన్నదా?

3.నిషేధాజ్ఞ అనుమతించిన ఎడల పిటిషనరు యొక్క నష్టము పరిహరింపబడునా?

సాక్ష్య పత్రముల మదింపు తదుపరి,ప్రతివాదులుకు ప్లాట్లు కేటాయించబడినట్లుగా క్రింది కోర్టు ప్రాధమికంగా నిర్ధారణకు *వచ్చినది; పేర్కొన్న* ప్లాట్లు సర్వే నెంబరు.626లో ఉన్నవి; అది ప్రతివాదులకు ప్రభుత్వము కేటాయించినది; మరియు వారిచే పాక్షికంగా నిర్మాణములు లేపబడినవి. ఈ పరిశీలనల ఆధారముపై, క్రింది కోర్టు, అప్పీలుదారు దాఖలు చేసిన ఐ.ఎ.ను కొట్టివేసినది.

వీలైనంత వరకు అప్పీలుదారుడు వేసి దావా, పెండింగులో ఉన్నది, కేసులోని యోగ్యతలపై అంతిమ పరిశీలనలు చేయుటకు ఈ కోర్టు హద్దులో ఉండును.

కాని, ఇరు కక్షిదారులు ప్రవేశ పెట్టిన సాక్ష్య దస్తావేజులను పరిగణించిన మీదట, ప్రతివాదుల పక్షములో జారీ చేసిన ఇంటి స్థలం పట్టాలు, ఎక్జిబిట్.ఆర్-3 *మరియు ఆర్-4లు,నిర్మాణము* చేపట్టుటకు అనుమతి కోరుతూ మిర్యాలగూడా మునిసిపాలిటికి ఇచ్చిన దరఖాస్తులు ఎక్జిబిట్.ఆర్-8 మరియు ఆర్-9లు, మరియు కాప్రా మున్సిపాలిటీ జారీ చేసిన ఎక్జిబిట్ ఆర్-10, తేది.09-09-2014 తేది *గల* సమాచార లేఖ, మొదలగు ప్రతివాదులు ప్రవేశపెట్టిన సాక్ష్య పత్రముల ఆధార బలముపై క్రింది కోర్టు పరిశీలనలు చేసినట్లు ప్రాధమికంగా ఈ కోర్టు అభిప్రాయ పడుతున్నది.

ఇరు కక్షిదారులు వాదించిన వాస్తవములు, మరియు వారు ప్రవేశపెట్టిన సాక్ష్యాధారాలను జాగరూకతలో పరిగణించిన మీదట, క్రింది కోర్టు ఉత్తర్వులలో జోక్యము చేసుకొను అవసరము లేదని నా అభిప్రాయము.కానీ, షెడ్యూలు ఫ్లాట్లలో ప్రతివాదులు చేపట్టిన నిర్మాణాలు ఏవైనా ఉన్నట్లయితే, అది దావా ఫలితమునకు లోబడి ఉండునని మరియు దావాలో అప్పీలుదారుడు దావాలో సఫలమైన పక్షంలో ప్రతివాదులు ఎటువంటి న్యాయమును కోరరాదనియు స్పష్టము చేయబడినది.

పైన పేర్కొన్న పరిశీలనకు లోబడి, సివిల్ మిస్ లేనియస్ అప్పీలు కొట్టివేయబడినది

సివిల్ మిస్ లేనియస్ అప్పీలు కొట్టివేయబడిన క్రమంలో, 07-01-2015 తేది మధ్యంతర ఉత్తర్వు తొలగించబడినది మరియు, మధ్యంతర ఉపశమనం కొరకు దాఖలు చేసిన అప్పీలుదారుని

సి.ఎమ్.ఎ.ఎమ్.పి. నెంబరు.2/2015 ను పరిష్కరించబడినది.

(సి. వి. నాగార్జున రెడ్డి,న్యాయమూర్తి )

తేదీ.10 ఫిబ్రవరి, 2015